01ATP04F_01ATP04F.qxd 04-12-2023 PM 11:08 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 05 డిశంబర్ 2023 పేజీలు : 04

# దద్దరిల్లిన సామాజిక సాధికార బస్సు యాత్ర

- సామాజిక సాధికార యాత్ర అట్టడుగు వర్గాలకు విజయం







సామాజిక బస్సు యాత్ర దృశ్యాలు

**రాప్తాడు, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగిన వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం పోటెత్తారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన బస్సు యాత్రకు వేల సంఖ్యలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. రాప్తాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికారత సభకు వైసీపీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, అధ్యక్షత వహించారు. సభలో బాపట్ల ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే.. ఆంధ్రలో టిడిపి వారి హడావుడి ఏంటి..? పెళ్లిళ్ల వంటి శుభ కార్యక్రమాలు జరిగినప్పుడు బయట విస్తర్లు పడవేస్తే.. కుక్కలు మొరిగినట్లుగా టిడిపి వారి చేష్టలు ఉన్నాయని, ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి కారకుడైన నందమూరి తారక రామారావుకే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని ఆయన దుయ్యబట్టారు. జన్మభూమి కమిటీల పేరుతో టిడిపి కార్యకర్తలు రాష్ట్రాన్ని దోచుకునే విధంగా చేసి, పాలన కొనసాగించిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. చంద్రబాబుకు తోడుగా నిలిచిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కూడా చంద్రబాబు నుంచి వెన్నుపోటు తప్పదని ఆయన జోష్యం చెప్పారు. సింహం సింగిల్‌గానే వస్తుంది అన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో వైసీపీని సింగిల్‌గానే పోటీ చేస్తుందని, దమ్ముంటే టీడీపీకి పొత్తుల్లేకుండా బరిలోకి దిగాలని సవాల్ విసిరారు. సామాన్య వ్యవసాయ కూలీ అయిన తనను ఢిల్లీలో సభలో కూర్చునే విధంగా చేనసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సీఎం జగన్ వల్ల అణగారిన వర్గాలకు ఎన్నో ఉన్నత పదవులు రానించాయని, స్కూళ్లల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టారని, అమ్మఒడి ద్వారా పేద పిల్లల భవిష్యత్తునే మార్చే విధంగా చేశారని, ఆయన వివరించారు. రాబోయే ఎన్నికల్లో రాప్తాడులో ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డి, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను, సీఎంగా వైఎస్ జగన్‌ను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిప్రజలకు విజ ఒప్తి చేశారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేనుగ నాగార్జున మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసింది అంతా ఇంతా కాదని వెల్లడించారు. అంబేద్కర్ లాంటి ఎందరో మహానుభావులు బడుగు బలహీన వర్గాలకు ఏ మేలు చేయాలనుకున్నారో ఆ మేళ్లను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపించి అణగారిన వర్గాల్లో మహానేతగా నిలిచిపోయారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని దీని వల్ల అణగారిన వర్గాలకు రాబోయే రోజుల్లో ఇంకా మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఎన్నికల ద్వారా రాజకీయాలంటే సినిమాల్లో నటించినంత ఈజీ కాదని పవన్‌కళ్యాణ్‌కు అర్థమైందన్నారు. హాజరైన ప్రజలను చూస్తే రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని, మళ్లీ అత్యంత మెజార్టీతో గెలిపంచుకోవాలని, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను గెలుపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోమంత్రి గుమ్మనూరు జయరామ్ సభలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాలు పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదని వివరించారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ముగ్గురు పెళ్లాలకే న్యాయం చేయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సామాన్య ప్రజలకు ఏం చేస్తారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాప్తాడు నుంచి ప్రకాష్‌రెడ్డి మళ్లీ గెలిపించి సీఎంకు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో రాప్తాడులో రక్తం పారిందని, వైసీపీ హయాంలో ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడా గొడవలు, కక్షలు లేకుండా రక్తపాతం లేకుండా చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ..సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు వెనక్కు తగ్గడని ఆయన సామాన్యుల పాలిట, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మేలు చేశారని వెల్లడించారు. రాప్తాడులో ప్రకాష్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్య సభలో ఎమ్మెల్యేలో అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, మడకశిర తిప్పేస్వామి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ రంగన్న, వైసీపీ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చందు, ఎడిసిసి బ్యాంకు అధ్యక్షులు లిఖిత, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి సహకరించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



సాయుధ పతాక స్టిక్కర్స్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

దేశ రక్షణకు నింతరం సేవలు అందిస్తూ యుద్ధంలో మృతి చెందిన, పదవీవిమరణ పొందిన సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా 70 వేల రూపాయల విలువగల సాయుధ దళాల పతాక స్టిక్కర్లు, కార్ గ్లాగ్స్‌లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రిసాయుధ దళాల సేవలు కీలకమని దేశ సేవలో వీర జవాన్ల సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 7వతేదీన దేశవ్యాప్తంగా సాయిధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక విధిగా విరివిగా విరాళాలు అందించాలన్నారు. సాయుధ దళాల కుటుంబాలను ఆదుకునేందుకు అధికారులు, సిబ్బంది విరాళాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి జె.శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ గిరీష్, జూనియర్ అసిస్టెంట్ బాబాఫక్రుద్దీన్, ఒఎస్ అనిల్ పాల్గొన్నారు.

# అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపించాలి

- డిఆర్ఒ గాయత్రీదేవి



అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్ఒ గాయత్రీదేవి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రీదేవి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో డిఆర్ఒతో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో ఆర్డీఒ గ్రంధి శ్రీనివాస్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిప్యూటి కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఒ ప్రజల నుండి 325 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ కాకుండా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంపై ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు నిత్యం మానిటర్ చేయాలని డిఆర్ఒ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమా మహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఒ ప్రభాకర్‌రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజరావు, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, డిఎస్ఒ శోభారాణి, స్పందన తహశీల్దార్ మారుతి, కలెక్టరేట్ ఏఒ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, మార్కెటింగ్ ఎడి చౌదరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాప్తాడు బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్

## - దారులన్నీ రాప్తాడు వైపే - వేల సంఖ్యలో పోటెత్తిన జనం








సామాజిక బస్సు యాత్ర దృశ్యాలు

**అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సక్సెస్ అయింది. వేల సంఖ్యలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వైసీపీ కార్య కర్తలు అభిమానులు తరలి రావడంతో సభలో జనం పోటె త్తినట్లు అయింది. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, గట్టి ప్రయత్నించడంతో సభ సక్సెస్ అయింది. ఎమ్మెల్యే ్రపకాస్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే సోదరులు రాజశేఖర్‌రెడ్డి, చందు కూడా కీలకం గా పని చేసి జన సమీకరణలో సక్సెస్ అయ్యారు. సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పోరేషన్‌ల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బస్సు యాత్రలో భాగంగా అనంతపురం రహదారుల భవనాల శాఖ అతిథి ఆలమూరు వద్ద ఉన్న అమ్మ డెయిరీ వద్దకు వెళ్లి అక్కడి నుంచి రాప్తాడు సభకు హాజర య్యారు. రాప్తాడులో వైసీపీ అభిమానులు, నాయకులు పోటీ పడి ఫ్లెక్సీలు కట్టారు. బస్సు యాత్ర ముగిసిన నిమిషాల్లోనే కొంత మంది మద్య ప్రియులు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నం చేయడంతో ఫ్లెక్సీలు మాయమయ్యాయి.

# వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధి

- బాబు జీవితమంతా కుట్రలు,కుతంత్రాలకే సరిపోయింది.
- పేద ప్రజల సంక్షేమానికి అడుగుఅడుగునా అడ్డుపడుతున్న బాబు,
- పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ ముందుకు సాగుతున్నారు.
- మంత్రులు మేరుగు నాగార్జున,గుమ్మనూరు జయరాం,ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు,ఎమ్మెల్యేలు, అమ్మపాల డైయిరీని పరిశీలిస్తున్న మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు.

**అనంతపురం, డిసెంబర్ 04 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల ప్రజలు సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఎంతో అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర మంత్రులు మేరుగు నాగార్జున,గుమ్మనూరు జయరాం,ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శంకర్‌నారాయణ,సిద్దారెడ్డి,ఎంపి గోరంట్ల మాధవ్‌లు తెలిపారు.సోమవారం రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు జిల్లా కు విచ్చేచిన మంత్రులు మేరుగు నాగార్జున,గుమ్మనూరు జయరాంలు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి,ఎంపి గోరంట్ల మాధవ్,ఎమ్మెల్సీ మంగమ్మ,జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలతో కలసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిర్మించిన అమ్మ పాల డైయిరీ సందర్శించారు. అనంత వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్పుడు జరగాని విధంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో సామాజిక సాధికారత జరిగింది రాష్ట్రంలో సామాజిక విప్లవానికి తెరతీయడం తోనే సామాజంలో ఉన్న అసమానతాలు పోయేవిధంగా రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలకు న్యాయం జరిగిందని చెప్పడం కోసమే సామాజిక సాధికార బస్సు యాత్రను చేపట్టడడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అణగారిన జాతుల కులలా మొక్క స్థితిగతులకు మేరుగు పడ్డాయని తమ పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువుకుంటున్నారిని పేదరికినికి తావులేకుండా ప్రభుత్వమే చదివిస్తుంటే నారా చంద్రబాబునాయుడు ఇంగ్లీష్ మీడియం విద్యను కొనసాగించకుండా కోర్టుల ద్వారా అడ్డుపడడం జరుగుతుందన్నారు.అలాగే రాష్ట్రంలో పేద ప్రజలకు ఇంటీ స్థలాలు అందిస్తుంటే వాటీకి బాబు అడ్డుపడుతూ కోర్టులకు వెళ్ళడం జరిగిందన్నారు.ఇంటీ స్థలలా పంపిణీలో 80 శాతం బడుగు బలహీన వర్గాలకే అందివడం జరిగిందన్నారు.అదే విధంగా 2లక్షల 70 వేల ఉద్యోగాలు కల్పిస్తే అందులో 76 శాతం ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలకే వచ్చాయన్నారు.2 లక్షల 40 వేల కోట్ల డిబిటీ ద్వారా పేద ప్రజలకు అందిస్తే అందులో 80 శాతం 1లక్ష 60 వేల కోట్లు ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాలకు రాజ్యధికారం తీసుకవచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేన్నారు.నారా చంద్రబాబునాయుడు 2014 నుంచి 19 వరకు ప్రజలకు చేసిన మోసాలు ప్రజలందరు చూశారని అలాగే ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలను మోసం చేశారన్నారు.కాని జగన్‌మోహన్‌రెడ్డి అలా కాదని ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల సంక్షేమానికి కృషి చూస్తు వారిని 80 శాతం పదవులు అందించడం జరిగిందన్నారు.2024 ఎన్నికలు వస్తుండంతో రాష్ట్రంలో చంద్రబాబు,ఆయన టీం అపద్దాలతో ముందుకు రావడం జరుగుతుందని ప్రజలందరు బాబు బుద్దిచెబుతారన్నారు. బాబు జీవితమంతా కుట్రలు,కుతంత్రాలకే సరిపోయిందన్నారు.కావున 2024లో జరిగే ఎన్నికలలో చంద్రబాబునాయుడు కుయుక్తులు నమ్మకుండా ప్రజలందరు తిపికోట్టీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు సిఎంను చేసుకోవాలని ప్రజలందరికి సామాజిక సాధికార బస్సు యాత్రలో తెలియజేయడం జరుగుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు ప్రాదాన్యత కల్పించిన సిఎం లేరని కాని మన రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.వచ్చే ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరు అండగా నిలిసి మళ్ళీ సిఎంగా గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు ఆత్మారామిరెడ్డి,తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి,వివిధ కార్పోరేషన్ల చైర్మన్‌లు,డైరెక్టర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సరిహద్దుల్లో ఎస్పీ అన్బురాజన్ మార్క్

## - దేశ విదేశాలలో, సైబర్ నేరాలలో ఆరితేరిన నిందితుల అరెస్టు



సిఐ వలీబాషును అభినందిస్తున్న ఎస్పీ అన్బురాజన్

**అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి**

నిరుద్యోగ యువత, అమాయక ప్రజల కష్టర్జితాన్ని క్రిప్టో కరెన్సీ రూపంలో దేశ సరిహద్దులు ద ఆటిస్తున్న సైబర్ నేరగాళ్ల ముఠా నాయకుడు దేశ విదేశాలలో, సైబర్ నేరాలలో ఆరితేరిన కింగ్ పిన్ ఆనయతుల్లా అలియాస్ ఫర్హాన్‌ను జమ్ము అండ్ కాశ్మీర్‌లో జిల్లా ప్రత్యేక పోలీసు బృందాలు అరెస్టు చేశాయి. అతని నుంచి లాప్‌టాప్, రెండు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ ముఠా గుట్టు రట్టు చేసి ఐదుగురి సభ్యులను వారం కిందట జిల్లాలో అరెస్టు చేసిన ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ మీడియాకు వివ రాలను వెల్లడించిన విషయం తెలిసిందే. ముఠా ఆద్యుడు కింగ్ పిన్ అయిన ఫర్హాన్‌ను అరెస్టు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక బృందాలను అదే రోజున రంగంలోకి జిల్లా ఎస్పీ దింపారు. సిఐ వలీబాషు ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు ఫరూక్ బాషా, యాసర్ అలీ, బాబా జాఫర్ సాధిక్‌లు బృందాలుగా ఏర్పడి ఫర్హాన్‌ను పట్టుకునేందుకు దేశ సరిహద్దు ప్రాంతమైన జమ్ము కాశ్మీర్‌కు వెళ్లారు. అక్కడి ఎస్‌హెచ్‌వో మహమ్మద్ రఫీక్ ద్వారా అనయతుల్లా ఖాన్ అలియాస్ ఫర్హాన్‌ను జమ్ము కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా మనిగావ్‌కు వెళ్లి అక్కడే అరెస్టు చేశారు. స్థానిక పోలీసుల సహకారంతో అనయతుల్లా ఖాన్‌ను గౌరవ కుల్వారా మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ముందు హాజరుపరిచారు.అక్కడి జడ్జి ఆదేశాల మేరకు ట్రాన్సిట్ వారెంటుపై అనయతుల్లాను గార్లదిన్నెకు తీసుకొచ్చి సోమవారం రిమాండ్‌కు పంపారు. రైలు, రోడ్డు మార్గాల ద్వారా సుమారు 3 వేలకిలోమీటర్లు వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రయాణించి దేశ సరిహద్దు లోన్లిని విపత్కర పరిస్థితులలో అనంతపురం జి ల్లా పోలీసులు అరెస్టు చేయ డం విశేషం. జిల్లా ఎస్పీ నిరంతరం ఫోన్ కాంట్రా క్టులో పర్యవేక్షించారు. ఎప్పటి కప్పుడు సలహాలు, సూచన లు, మార్గ నిర్దే శకం చేశారు. కు ప్వారా పోలీసులను సమన్వ యం చేసుకుంటూ మోస్టు వాంటెడ్ సైబర్ ముఠా నాయకు డిని అరెస్టు చేసేలా కృషి చేశారు. ఎస్పీ కనుస న్నలలో నడిచే జిల్లా పోలీసు సైబర్ విభాగం సిఐ షేక్ జాకీర్ ఆధ్వర్యంలో పోలీసులు ఎప్పటికప్పుడు జమ్ము, కాశ్మీర్‌కు వెళ్లిన బృందానికి సాంకేతిక సహకారం అందించారు. దేశంలోనే కాకుండా దేశ సరిహద్దులు దాటిన సైబర్ నేరాల్లో అతను కీలక నిందితుడు కావడంతో త దుపరి విచారణ నిమిత్తం కస్టడీకి జిల్లా పోలీసులు తీసుకోనున్నారు. సిఐ వలీబాషు ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు ఫరూక్‌బాషా, యాసర్‌అలీ, బాబా జాఫర్ సాధిక్‌ల ను, జమ్ము, కాశ్మీర్‌లోని కుప్వారా ఎస్‌మెచ్‌వో మహమ్మద్ రఫిక్, ఎస్ఐ ముహమ్మద్ అమిన్, హెడ్ కానిస్టేబుల్ ఫరూక్ అహమ్మద్, సిసిటిఎన్ఎస్ కానిస్టేబుళ్లు ముస్తాక్ అహ్మద్‌లను సైబర్ విభాగం సిఐ జాకీర్, శింగనమల సిఐ అస్రార్ బాషా, సిబ్బందిని అభినందించారు. ప్రశంసాపత్రలు అందజేశారు.

## జగన్ పాలన దేశానికే ఆదర్శం



వైకాపా జెండాను ఆవిష్కరిస్తున్న దీపిక

**హిందూపురం టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలన దేశానికే ఆదర్శమని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. సోమవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 10వవార్డు లక్ష్మీపురంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో హిందూపురం మున్సిపాలిటీ పదవి వార్డు లక్ష్మీపురం రెండవ సచివాలయంకు డిబిటి నాన్ డిబిటి కింద మొత్తం 18,22,75,902 రూపాయలు ప్రజలకు లబ్ది చేకూరిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసిందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నాడు ప్రజా సమస్యలు తెలుసుకుని అధికారంలోకి వచ్చాక నవరత్నాలను అమలు చేశారన్నారు. దీనిద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పార్వతి నాగరాజు, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, రామచంద్ర, మల్లికార్జున, నాగేంద్రబాబు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భగుడి నిర్మాణానికి పూజలు



పూజలు నిర్వహిస్తున్న వేణురెడ్డి

**హిందూపురం టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 1వవార్డు ఇందిరమ్మకాలనీలో సోమ వారం శ్రీవేంకటరమణస్వామి ఆలయ గర్భగుడి నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్య క్రమంలో వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మల్లికార్జునగౌడ్, మాజీ కౌన్సిలర్ నీలూరి వెంకటరాముడు, ఆలయ కమిటీ చైర్మన్ రంగప్ప, కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తిక మాస పూజలు



కార్తిక దీపాలు అలంకరిస్తున్న దృశ్యం

**అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

కార్తిక సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో భక్తులు శివునికి కార్తిక దీపాలు వెలిగించి ఘనంగా పూజలు నిర్వహించారు. కార్తిక సోమవారం పురస్కరించుకుని మధూడి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామిమూల విరాట్‌ను వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించారు. అదే విధంగా శంకరేశ్వర స్వామి దేవాలయంలో మూల విరాట్‌ను వివిధ రాల పూలతో, బిల్వ పత్రాలతో అలంకరించారు. వేకువ జామునే భక్తులు స్నానం ఆచరించి శివాలయాలకు చేరి పూజలు నిర్వహించారు. స్వామికి అభిషేకాలు, పంచామృతాభిషేకం, కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మహా మంగళ హారతి నిర్వహించడంతో పూజలు నిర్వహించారు. కార్తిక మాసంలో శివునికి పూజలు చేస్తే అంతా మంచే జరుగుతుందని తాము మనస్సులో అనుకున్నవినెరవేరుతాయని, ఐశ్వర్యం సిద్దిస్తుందని భక్తుల విశ్వాసం, ఓం నమఃశివాయ పంచాక్షరి మంత్రంతో ప్రార్థనలు చేశారు. శివ అంటే మంగళకరమని అర్థం. శుభం మంగళకరం అంటే శివుడని శివుని నామాన్ని జపిస్తే మంచి జరుగుతుందని, 108 సార్లుశివ, శివ అనుకుంటే అంతా శుభాలే కలుగుతాయని భక్తుల విశ్వాసం.

## పాడైన రోడ్లను బాగు చేయరా





**అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

రహదారులు నాగరికతకు చిహ్నాలు అంటారు. కాని అగళి మండలంలో రోడ్లు, అద్వాన స్థితికి చేరుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాండా నుంచి గాయత్రి కాలనీ వరకు ఉన్న తారు రో డ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. అయినా దానిని ఇంత వరకు మరమ్మత్తు చేయలేదు. ఆ రోడ్డుపై ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలు తిరగాలంటే గుంతల మయంగా ఉండటంతో వాహన చోదకులకు ఇబ ందులు పడు తున్నారు. అదే విధంగా ఉప్పర తొనసనపల్లి రోడ్డు సైతం గుంతల మ యంగా మారింది. ఆ రోడ్డు గురించి పట్టించుకునే వారే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగళి, ఇరిగే పల్లి మధ్యలో ఉన్న సువర్ణముఖి నదికి అడ్డంగా ఉన్న కల్వర్టు వర్షానికి ధ్వంసమై ఒకటిన్నర సంవత్సరం పైన అయినా ఇంత వరకు ఆ కల్వర్టును పున:నిర్మించక పోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరిగేపల్లి నంద రాజనపల్లి ఇతర ప్రాంతాల నుంచి అ గళజకి వచ్చే వారు కల్వర్టు ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సదరు క ల్వర్టును సత్వరమే పున: ర్నిర్మిస్తే అందరికీ ముఖ్యంగా కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు, కార్లకు అనుకూలంగా ఉంటుందని, కల్వర్టును పున:నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## పథకాలు కేంద్రానివి.. ఆర్భాటం రాష్ట్రానిది

- శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్

**పెనుకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమ పథకాలు కేంద్రానివి ఆర్భాటం రాష్ట్రానిది అని శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ప థకాలు ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 25 నుంచి జనవరి 25 వరకు రెండు నెలలపాటు 115 డిజిటల్ వాహనాల ద్వారా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ తామే అంతా చేస్తున్నామని ప్రచారం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎనుమల రామకృష్ణ, జిల్లా ఫైనాన్స్ కమిటీ చైర్మన్ అంగడి రామాంజినేయులు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు ఎంపి, ఎమ్మెల్యే స్థానాలివ్వాలి

- ఎస్టీలుగా గుర్తించాలి వడ్డెర్ల సంఘం నేతలు డిమాండ్



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

**పెనుకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కనిపించి ఎంపి, ఎమ్మెల్యే స్థానాలివ్వాలి పలువురు వడ్డెర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్లు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర్ల సంఘం మాజీ చైర్మన్ దేవళ్ల మురళీ, కొల్లకుంట అంజినప్ప, హనుమయ్యలు మాట్లాడుతూ.. హిందూపురం పార్లమెంట్, పుట్టపర్తి, కదిరి ఎమ్మెల్యే స్థానాలు వడ్డెర్లకే ఇవ్వాలన్నారు. తెలుగుదేశం పార్టీలో వడ్డెర్లు అత్యధికంగా ఉన్నారని,పుట్టపర్తి కదిరి నియోజకవర్గాల పరిధిలో వడ్డెర్లు 40 వేల పైన ఉన్నారన్నారు. గెలుపు ఓటములను శాసించే స్థాయిలో వడ్డెరలు ఉన్నారని కానీ రాజకీయాల్లో కొందరు అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున వడ్డెర్లకు పార్లమెంట్ ఒక అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని మా ప్రభావం పక్క నియోజకవర్గాల్లో సైతం విజయ అవకాశాలుంటాయన్నారు. పుట్టపర్తి పెనుకొండ అసెంబ్లీ స్థానాలు వడ్డెర్లకి ఇవ్వాలని వారు కోరారు. జనవరిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, కర్ణాటకలో వడ్డెర్లు ఎస్టీలుగా ఉన్నారని ఏపిలో మాత్రం బిసిలుగా ఉన్నారని వాపోయారు. వడ్డెర్లను ఎస్టీల్లో చేర్చే వరకు ఐక్యమత్యంతో పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లెల జైరాం, వెంకటగిరిపాలెం శ్రీనివాసులు,హనుమయ్య,రఘురాం,అమర్,గోవింద రాజులు, వన్నూరప్ప, ప్రసాద్, దుర్గ, నవీన్, కొల్లకుంట నాగరాజు, పిట్ల సుధాకర్,ప్రసాద్,శ్రీదేవి,అంజలి,నాగరాజు,అమర్,రామాంజి,చంద్ర,రమణ తిరుపాల్,నాగప్ప,అక్కులప్ప,హనుమన్న, నాగరాజ్, రవీంద్ర పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను పరిష్కరించండి

**అమరాపురం,డిసెంబర్ 4,ప్రభాతవార్త**



వినతిని అందిస్తున్న దృశ్యం

అమరాపురం మండల కేంద్రంలో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం నందు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది శివ రామకృష్ణ ఈ ప్రాంత రైతుల సమస్యలను పరిష్కరించాలని పెనుకొండ సబ్ కలెక్టర్‌కు వినతి సమర్పించారు.ఈ కార్యక్రమం నందు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,న్యాయవాది శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్,నాగరాజు,గౌరవ సభ్యులు పెనుకొండ బాబు,మునిమడుగు మల్లికార్జున,ఎల్లోటి హనుమంతు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపో మేనేజర్‌గా సత్యనారాయణ

**ధర్మవరం,డిసెంబర్ 4,ప్రభాతవార్త**



ధర్మవరం ఆర్టీసి డిపో మేనేజర్‌గా సోమవారం విజసత్యనారాయణ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం ఆర్టీసి డిపోను అభివృద్ధి బాటలో నడుపుతానని, ప్రయాణికుల సూచనల మేరకు రమిన్న బస్సులను ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి సూపర్టెంట్ ప్రేమ్‌కుమార్,జిలాలన ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నాగార్జునరెడ్డి,డిపో కార్యదర్శి ముస్తాఫా,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సూరిదు,శంకర్‌లు అందించి శుభాకాంక్షలు తెలిపారు

## కుల గణన పై సమావేశానికి హాజరుకండి

**అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ఆర్థిక, సమాజిక పరిస్థితుల ఆదరంగా కుల గణన నిర్వహిస్తామని, కుల గణన కార్యక్రమానికి ప్రత్యేకంగా ఎంపిడిఓ కార్యాలయంలో 6వ తేది ఉదయం 11 గంటలకు ప్రత్యేకంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రవిప్రసాద్, ఏఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్పిటిసి సర్పంచులు, ఎంపిటిసిలు, విఆర్ఓలు పంచాయితీ కార్యదర్శిలు, కార్యక్రమానికి చెందిన అధికారులు, ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

## అంగన్వాడి సెంటర్‌లో చోరీ

- కంబదూరు మండలం తిమ్మాపురంలో ఆదివారం రాత్రి ఘటన
- తాళాలు పగలకొట్టి వస్తువుల అపహరించిన దుండగులు
- పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ



దుండగులు ధ్వంసం చేసిన సామాగ్రీ దృశ్యం

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిడిపిఓ వనజ, అక్కమ్మ



**కంబదూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త**

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఉన్న సామాగ్రిని గుర్తు తెలియని దుండగులు మద్యం మత్తులో తాళాలు పగలకొట్టి ధ్వంసం చేసిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రాంతాన్ని సోమవారం పరిశీ వలించిన ఆ గ్రామ సర్పంచ్ సంధ్యా హరినాథ్ సంబంధిత అధికారులకు పసమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వనజ అక్కమ్మ ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో గుర్తు తెలియని దుండగులు చోవబడి బీరువా ప్రీ స్కూల్ మెటీరియల్,రాకార్డులకు నిప్పంటించి వెయ్యి కోడిగుడ్లను,,రెండు గ్యాస్ సిలిండర్లను ఎత్తుకెళ్లారన్నారు. అంతే కాకుండా పలు వస్తు సామాగ్రిని ధ్వంసం చేసినట్లు మీడియాకు తెలిపారు. ఘటనలో సుమారుగా ప్రభుత్వానికి 30 రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. కంబదూరు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఆదివారం రాత్రి ఆదే గ్రామానికి చెందిన తమ ఇంటి ఎదుట తలుపులు తడుతున్నట్లు 100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపడుతుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది.అనునిత్యం రాత్రి వేళ కోంత మంది వ్యక్తులు అక్కడికి చేరుకోని మధ్యం సేవిస్తుంటారని స్థానికులు తెలిపారు.విచ్చల విడిగా ఆగ్రామంలో కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తుంటారని, మధ్యానికి బానిసైనా మధ్యం మత్తులో తాళాలు పగలకొట్టి కోంత సామాగ్రిని ఎత్తుకెళ్లి,మరికొంత సామాగ్రికి నిప్పంటించి బూడితపాలు చేశారని గ్రామస్తులు తెలిపారు.మద్యం మత్తులో ఉన్న కొందరు దుండగులు ప్రభుత్వ ఆస్తులపై విద్వాంసాలకు పాల్పడితే ఎలా అని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ విషయంలో సంబంధిత శాఖ స్పందించి ధ్వంసం కాబడిన సామాగ్రిని రికవరీ చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బిధ్యత ఉందని గ్రామస్తులు అంటున్నారు.

## వైఎస్ఆర్ భీమా తక్షణ సాయం అందజేత

**కంబదూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త**



వైఎస్ఆర్ భీమా అందిస్తున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన నారాయణ స్వామి ఆనారోగ్యంతో ఆదివారం మృతి చెందినాడు.దీంతో బాధిత కుటుంబ సభ/యలకు సోమవారం వైసీపీ నాయకులు వైఎస్ఆర్ భీమా తక్షణ సాయం కింద 10 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ భీమా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎట్జిక్యూటివ్ మెంబర్ నీలి శంకరప్ప పచివాలయ కన్వీనర్లు రామస్వామి, కిరణ్, మల్లికార్జున,డీలర్ గోపీ,వెల్ఫేర్ అసిస్టెంట్ శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ జార్జీలు ఉపసంహరించుకోవాలి

**ధర్మవరం,డిసెంబర్ 4,ప్రభాతవార్త**



వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

ఇటీవల రాష్ట్రం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి,జింకా చంద్రశేఖర్,సాకే ఓబులేశు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో డీఈ లక్ష్మీనరసింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్తీక్,పోతులయ్య,ప్రకాష్ నాయుడు, మురళి

## బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



తెదేపా కరపత్రాలను చూపుతున్న తెదేపా నాయకులు

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 04, ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడునేతో సాధ్యమౌతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం టిడిపి పార్టీ చేపట్టిన బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 5వ వార్డులో ఐటిడిపి నియోజక వర్గ కన్వీనర్ కొత్తపల్లి జయప్రకాష్, ఆరవ వార్డుడలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణల ఆధ్వర్యంలో చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి టిడిపి పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. టిడిపి హయాంలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సంక్షేమ పథకాలు అమలుతో పాటు మ్యానిఫెస్టోలోని అంశాలను కూడా ప్రజలకు లబ్ధిచేకూరే విధంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాకే సుధాకర్, అర్జున్,ప్రశాంత్, వినయ్, నరేష్, దొన్నికోట మహేందర్ రెడ్డి, ఆరవ వార్డు ఇన్‌చార్జ్ బేకరీ నాయుడు, కేశప్ప, బుద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నవగ్రహాల ప్రతిష్ఠాపన





**హిందూపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని కిరికెరలో ప్రసిద్ధి చెందిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం నూతనంగా నవగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సడిఅప్పన్, తులసి, అర్చకుల ఆధ్వర్యంలో కార్యక్రమం తెల్లవారుజాము నుండే కొనసాగింది. ప్రతిష్ఠాపన సందర్భంగా నవగ్రహాల కలశ స్థాపన నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సడిఅప్పన్ మాట్లాడుతూ మాలదారణ చేసిన అయ్యప్పభక్తులకు మధ్యాహ్నం నిత్యాన్నదానంతో పాటు రాత్రి పలహారం కూడా ఏర్పాటు చేశామని వెల్లడించారు. భక్తుల సహకారంతో ఆలయం అభివృద్ధి పనులు నిర్వహించినట్లు వివరించారు.

## దివ్యాంగ పిల్లలకు చేయూతనిస్తే మంచిస్థాయికి ఎదుగుతారు

- మండల విద్యాశాఖాధికారులు



సమావేశంలో మాట్లాడుతునన విద్యాశాఖ అధికారులు

**బత్తలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు అనేక రకాలుగా ప్రోత్సహిస్తోందని, వాటిని అందుబాటులో వుంచినట్లయితే మంచిస్థాయికి ఎదుగుతారని మండల విద్యాశాఖ అధికారులు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్‌లు తెలిపారు. సోమవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగులు) దినోత్సవాన్ని మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ సకలాంగ విద్యార్థులతో పాటు విభిన్న ప్రతిభావంతుల చిన్నారులకు ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. దీనిని గుర్తెరిగి తల్లిదండ్రులు తమ దివ్యాంగులను ప్రతి రోజూ భవితా కేంద్రానికి తీసుకువచ్చి మంచి స్థాయికి వారిని తీసుకువెళ్లాలన్నారు. అనంతరం ప్రభుత్వం అందిస్తోన్న ఉపకరణాలు, కల్పిస్తోన్న సౌకర్యాలు, అలవెన్సుల గురించి వివరించారు. దివ్యాంగ విద్యార్థిని హన్సిక ఇచ్చిన 38వేల ట్యూబుల గురించి తెలియజేశారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు ఖాధిరెడ్డి, ప్రసాదు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**రామగిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ప్రపంచ దివా ్యంగుల దినోత్సవం సందర్భంగా భవితా కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లతో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వర్ధిల్లాలి దివ్యాంగుల ఐక్యత వర్ధిల్లాలి వర్ధిల్లాలి దివ్యాంగుల చట్టాలు వర్ధిల్లాలి. 2016 దివ్యాంగుల చట్టం వర్ధిల్లాలి వంటినినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ బాలరాజు మాట్లాడుతూ.. వైకల్యం గురించి దిగులు చెందకుండా ఆత్మ విశ్వాసంతో నైపుణ్యాలను మెరుగుపర్చుకోండి ముందడుగు వేయాలని తెలియజేశారు. భవిత కేంద్రంలో ప్రత్యేక విద్యా వ్యాయామ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐఆఆర్‌పిఎస్ రేణుఖ, రాధలు మాట్లాడుతూ.. కవితా కేంద్రంలో జరిగే కార్యక్రమాల్లో భాగంగా భవిత కేంద్రమునకు వస్తున్న దివ్యాంగుకులు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌లు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున అదే విధంగా నడవలేని స్థితిలో ఉన్నటువంటి దివ్యాంగులకు ఎస్కార్ట్ 3వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు సమగ్ర శిక్ష ద్వారా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ సిబ్బంది లక్ష్మినారాయణ, ఆజాద్, రాజశేఖర్, ఎంపిపి, ఎస్.ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, టీచర్ ఈశ్వరమ్మ, సిజివి.నాగలక్ష్మన్న, దివ్యాంగుల తల్లిదండ్రులు, సిఆర్‌పిలు, మండల కన్వీనర్ నాగరాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధరాంపురంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం

**బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త**

మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో వై ఎపి నీడ్స్ జగన్ అనేకార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, ఎంపిపి శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డే ఎందుకు ఉండాలో వివరించి, సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగన్‌ను సిఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెన్నుడు, వైఎస్ఆర్‌సిపి నాయకులు వెంకటరెడ్డి, మాధవ రెడ్డి, మనోహర్ రెడ్డి, నేలకోటప్ప, మల్లేశు, బ్రహ్మానంద రెడ్డి, కేశవ, ఎంపిడిఓ శ్రీనివసాఉలు, ఈఓఆర్డి ఇందిరబాల, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణనపై రౌండ్‌టేబుల్ సమావేశం

**బత్తలపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలో సమగ్ర కులగణన చేయడానికి ఈ నెల 6న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సాయిమనోహర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈ కులగణన చేపట్టడదానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు అందాయన్నారు. ఈ నెల 6న ఉదయం 10గంటల 30నిమిషాలకు ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో రౌండ్‌టేబుల్ సమావేశం వుంటుం దన్నారు. ఈ సమావేశానికి ఎంపిపి, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు, మండలస్థాయి సంక్షేమ శాఖ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, విఆర్ఓలు, సంక్షేమ విధ్య సహాయకులు, బిసి, ఎస్సీ, ఎస్టీ కులసంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరుతున్నానన్నారు.

## అక్రమ మద్యంపై సెబ్ అధికారుల ప్రతేక నిఘా



బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న సెబ్ అధికారులు

**పుట్టపర్తి, డిసెంబర్ 04, ప్రభాతవార్త**

జిల్లాలో అక్రమ మద్యం నివారించేందుకు సెబ్ అధికారులు ప్రత్యేకనిఘా ఉంచినట్లు జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. సోమవారం హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలో రెండు ఎన్‌డిపిఎల్ కేసులు నమోదు చేసి ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 140 కర్ణాటక మద్యం పాకెట్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేఉకున్నట్లు తెలిపారు. ధర్మవరం సెబ్ స్టేషన్ పరిధిలో నెలకోట తండా నందు 70 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.

## 6 నుండి విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలు

**హిందూపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీబాలాజీనగర్‌లో వెలసిన శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 6 నుండి 8వతేదీ వరకు విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. శ్రీవినాయక, విశ్వక్సేన, శ్రీఆంజనేయ, జయ విజయుల విగ్రహాల ప్రతిష్ఠాపన వుంటుందన్నారు. 8వతేదీన ప్రాణప్రతిష్ఠ, శ్రీనివాస కళ్యాణం, అన్నసంతర్పణ వుంటుందని భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# అయ్యప్ప అన్నదాన సేవలో భక్తుడు సూర్యప్రకాష్

**మడకశిర డిసెంబర్ 04 ప్రభాతవార్త**



సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి)

పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఎన్నో ఏళ్లుగా సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి) 41 రోజుల నిత్యాన్నదాన సేవలో తనవంతుగా అన్నదాన సేవలో పాల్గొంటున్నాడు. స్థానికన అయ్యప్ప స్వామి దేవాలయంలో కీ॥శే॥ శ్రీ చలపతి గురు స్వామి ప్రత్యక్షంగా పాల్గొని 2005వ సంవత్సరంలో ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2006లో ఆయన పరమపదించిన తరువాత ఆయన సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 23వతేదీన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొనసాగిస్తున్నారు. 2009లో తన వంతుగా మొదటగా సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి) 41 రోజులు నిత్యాన్నాదానంలో భాగంగా ఊరగాయను అందించారు, ఈ కార్యక్రమాన్ని 2009,2010,2011 వరకు ఊరగాయను అందించారు. 2012నుండి2014 వరకు ఊరగాయతో పాటు అరటిపండ్లను 41 రోజులపాటు అందించారు. 2015 నుండి 41రోజుల పాటు నిత్యాన్నదాన కార్యక్రమానికి సరిపడు బియ్యాన్ని అందిస్తున్నారు. తరువాత రెండు సంవత్సరాలుగా కార్తీకమాసంలో ప్రారంభమైన 41రోజుల నిత్యాన్నదాన కార్యక్ర మానికి బియ్యంతో పాటు ఆకుకూరలు, కూర గాయలు, కిరాణాసరుకులను అందిస్తూ తన భక్తిని చాటుకొంటున్నాడు. ఈ సంవత్సరం మండలకాలం నిత్యాన్నదాన కార్యక్రమానికి సూర్యప్రకాష్ మరియు కుమారుడు వెంకట చక్రధర్ సహాయసహకారాలు అందిస్తున్నాడు, వంటనూనె విశ్రాంత ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ మల్లికార్జున, కందిపప్పు డాక్టర్ సతీష్‌కుమార్. చింతపండు నడిపన్న కుమారుడు అశ ్వర్థ నారాయణ, పెరుగు శ్రీపద్మశ్రీ హోటల్‌వారు, మినరల్ త్రాగునీరు బేగార్లపల్లి అనిల్‌కుమార్, బెల్లం మరియు చక్కెర నలుగురు అజ్ఞానభక్తులు అందిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా అయ్యప్ప ఆలయానికి తన వంతు సేవలు అందిస్తున్న సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి)కు, ఈ సంవత్సరం మండలకాలం అన్న దానమునకు వివిధ రకాల నిత్యావసర వస్తువులను అందిస్తున్న మల్లికార్జునకు, సతీష్‌కుమార్‌కు, అశ్వర్థ నారాయణకు శ్రీపద్మశ్రీ హోటల్ వారికి, అనిల్‌కుమార్ మరియు అజ్ఞాతభక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాటిల్ సుధ మరణం వెనుక ఉన్న నిజాలు బయట పెట్టాలి - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలో నలంద జూనియర్ కళాశాలలో మృతి చెందిన పాటిల్ సుధా మరణం వెనుక ఉన్న నిజా నిజాలు బయటపెట్టాలని ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. డి.హీరేహాల్ ప్రాంతానికి చెందిన పాటిల్ సుధ అనే విద్యార్థిని నలంద జూనియర్ కళాశాలలో (సీఈసీ) ఇంటర్మీడియెట్ సెకండియర్ చదువుతోంది. మొదటి సంవత్సరం 423 మార్కులు సాధించింది. సెకండ్ ఇయర్‌కు వచ్చిన తర్వాత మరింత చురుకుగా చదువు చదివేది పాటిల్ సుధ గత 7 రోజుల క్రితం తన సొంత ఊరిలో గౌరమ్మ పండగ కోసం వెళ్లింది సొంత ఊ రిలో పండ పూర్తి చేసుకుని శుక్రవారం ఉదయం 11:00 గంటలకు సుధా తండ్రి అనంత పురంకు ఒక ప్రైవేట్ బస్సు ఎక్కించి 600 రూపాయలు డబ్బు ఇచ్చి కళాశాల కు పంపించారు. సుధా కళాశాలకు చేరుకున్న తర్వాత 7:40 నిమిషాలు ఆ సమయంలో నలంద జూనియర్ కళాశాల అనుబంధంగా ఉన్నటువంటి హాస్టల్ భవనంలో నాలుగు అంతస్తుకు ఎక్కి అక్కడి నుంచి ఆత్మహత్యకు పాల్పడినట్లు తరు వాత సన్ రైస్ ఆసుపత్రికు కళా శాల సిబ్బంది తరలించారు. అప్ప టికే మరణించడం జరిగిందని కళాశాల యాజమా న్యం ప్రకటించారు. కానీ పాటిల్ సుధా మరణం వెనుక దాగి ఉన్న రహస్యాలు బయటకు పెట్టాల ని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయ కులు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, సూర్యప్రకాష్, నగర కార్యదర్శి శివ, ఎస్ఎఫ్ఐ నాయ కులు చందు, సమీర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

శింగనమల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

నేటి నుంచి కేం ద్ర ప్రభుత్వ పథకాల గురించి సమాచార వ్యాప్తి, అవగాహన కల్పించుట కొరకు చేస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జయప్రదం చేయాలని ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. నేటి నుంచి ఈ నెల 14వ తేది వరకు మండల వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో వారి జీవన గాథలు, అనుభవాలు తెలుసుకోవడం ముఖ్య ఉద్దేశ్యం. కావున అన్ని గ్రామ పంచాయితీలలో పర్యటన ఉన్నందున మండల స్థాయి అధికారులు ఉత్సవ కమిటీ స్వాగత కమిటీలు తప్పక హాజరై వికసిత్ భారత్ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

**నేడు మండల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం :** నేడు మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిడిఓ, తహశీల్దారు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు సదరు రౌండ్ టేబుల్ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు అందరూ కుల సంఘాల నాయకులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి, ఈడబ్ల్యు ఎస్, మైనార్టీస్ చైర్ పర్సన్లు, డైరెక్టర్లు తప్పక హాజరు కావాలని ఎంపిడిఓ పేర్కొన్నారు. అదే విధంగా మండల స్థాయి అధికారులు హాస్టల్ వార్డెన్లు, విద్యా సం స్థల ప్రిన్సి పాల్స్, డిప్యూటీ తహశీల్దారు, వీఆర్‌ఓలు, పంచాయితీ కార్య దర్శిలు, సంక్షేమ, విద్యా సహాయకులు తప్పక హాజరు కావాలన్నారు. తమ సలహాలు సూచనలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎండిఓ నిర్మలాకుమారి తెలిపారు.



ఎంపిడిఓ నిర్మలాకుమారి

## రాష్ట్రంలో యువతను నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్‌కు పట్టిన గతే జగన్‌కు కూడా పడుతుంది - షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదిన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి దాదాపు నాలుగున్నర సంవత్సరా లవుచున్న ఇప్పటి వరకు ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. అది కూడా నామమాత్రంగా విడుదల చేశారు. రాష్ట్రంలోని యువత ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశములు లేక తీవ్ర నిరాశక గురవుతున్నారు. చాలా మంది పక్క రాష్ట్రాలైన బెంగు ళూరు, హైదరాబాద్, చెన్నై, ముంబై తదితర పట్టణాలలో చిన్న, చిన్న ఉద్యో గులు చేరి జీవనం గడుపుతున్నారు. రాష్ట్రంలో దాదాపు 80 శాతం యువత ఖాళీగా ఉన్నారు. భవిష్యత్తులో వారి జీవనం ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ యువతను నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పుడు ఆయన అధికారాన్ని పోగొట్టుకోవడం జరిగిందని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లా యిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ గైబువల్లి తెలిపారు.



షేక్ గైబువల్లి

## మా సమస్యలను పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహములో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జునని అధ్యక్షులు, కార్యదర్శి తిప్పయ్య, టిసి ముత్యాలు కోశాధికారి వై.శేఖర్, ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మి నారాయణ పుష్ప గుచ్ఛం ఇచ్చి, ఉమ్మడి జిల్లాల సాంఘీక సంక్షేమ వసతి గృహములు లో, పని చేయు రెగ్యులర్, టైమ్ స్కేల్, ఎపికోస్ వర్కర్స్ సిబ్బంది, 2007 సంవత్సరం నుంచి 2016 వరకు వసతి గృహములలో కాంట్రాక్ట్ విధానముతో పని చేసి తొలగించిన 13 మంది సిబ్బందిని తిరిగి, ఎపికోస్ లోనికి తీసుకొని వారికి ఉద్యోగ అవకాశము కల్పించాలని, తదితర అంశాలను మంత్రి దృ ష్టికి తీసుకెళ్లి మా నాల్గవ తరగతి ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేయడమైంది. తమ న్యూస్ పేపర్‌లో ప్రచురిత చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## తాడిపత్రిలో ఉద్రిక్తత - టిడ్కో లబ్దిదారులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ జెసి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ - పోలీసులతో జెసి ప్రభాకర్‌రెడ్డి వాగ్వివాదం

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి పుట్లూరు రోడ్డు ఆర్‌డిటి కాలనీలో నా ఇల్లు నా సొతం అనే కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేపట్టారు. తాడిపత్రి టౌన్‌లో టిడిపి కార్యకర్తలతో ర్యాలీ చేపట్టిన జెసి ప్రభాకర్‌రెడ్డిని ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులతో వాగ్వివాదం చేసి మరోసారి ఈ కార్యక్రమం చేపడుతామంటూ టిడిపి కార్యకర్తలకు చెప్పి తన నివాసానికి వెళ్లిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి మున్సిపల్ పరిధిలో ఉన్న లబ్దిదారులకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి విడుదల 3009, రెండో విడుదల 3520 గృహాలు మంజూరు చేసింది. లబ్దిదారులకు జి.ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్ నిర్మించి గృహాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్దం చేశారు. ఇందులో మూడు రకాలుగా విభజించి 430 చదరపు అడుగుల ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లక్ష రూపాయలు, 400 చదరగొ డుగులు ఉన్న సింగిల్ బెడ్ రూమ్‌కి 50 వేల రూపాయలు, 370 చదరపులు అడుగులు ఉన్న గదులకు 500 రూపాయలు చెల్లించేలా ప్రతిపాదనలు సిద్దం చేసి లబ్దిదారుల నుంచి మొత్తాలను మున్సిపాలిటీకి కట్టించుకున్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడ్కో గృహాల నిర్మాణాలను పట్టించుకోలేదు. తాడిపత్రిలో సుమారు 670 మంది లబ్దిదారు లను తొలగించారు. త్వరలోనే గృహాలు ప్రారంభిస్తామని అధికారులు ప్రజా ప్రతినిధులు చెప్పిన అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో జెసి ప్రభాక ర్‌రెడ్డి నా ఇల్లు నా సొతం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తాడిపత్రి పుట్లూరు రోడ్‌లోని ఆర్డిటి కాలనీలో ఉన్న టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమానికి తాడిపత్రి టౌన్‌లో ర్యాలీగా బయల్దేరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తుంగా పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో ర్యాలీ చేయడానికి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డు కోవడంతో తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు బైఠాయి ంచారు. పోలీసులతో కొద్దిసేపు వాగ్వివాదం చేసి జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం మరోసారి చేపడదా మంటూ చెప్పి తన నివాసానికి బయల్దేరడంతో సమస్య సర్దు మనిగింది.

# ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

## - ఎలక్షన్ కమీషన్ ఇంటింటి సర్వే ద్వార మరణించిన వారి ఓట్లను తొలగించాలి
## - విలేఖరుల సమావేశంలో టిడిపి రైతువిభాగం జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి డిమాండ్

పామిడి, డిసెంబర్ 04 ప్రభాతవార్త

ఓటర్ జాబితాలో ఓటర్ మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీ ర్యం చేస్తోందని తెలుగుదేశంపార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని తన స్వగృహం నందు సోమవారం టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ జాబితాలో ఓటర్ మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించటాని పామిడిలో గత రెండ్రోజులుగా బిఎల్‌ఓలు చేపట్టిన స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమం బూటకంగా మారిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బిఎల్‌ఓలతో కలిసి టిడిపి శ్రేణులు ఎక్కడెక్కడ ఎవరెవరు మరణించారో తెలియజేస్తూ అటువంటి ఓట్ల ను తొలగించాలని కోరుతున్నప్పటికీ ఓట్లను తొలగంచటం మా పరిదిలో లేదంటూ బిఎల్‌ఓలు చెబుతుండటమే అందుకు నిదర్శనం అన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థ రూపుదిద్దు కోవటానికి ఓటర్ ముఖ్యమైన పాత్రను పోషిస్తా రని అందువల్ల ఓటర్ జాబితాలో ఓట ర్ మార్పులు, చేర్పులు, మర ణించిన వారి ఓట్లను తొలగించే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. అధికారయంత్రాంగం పూర్తిగా అధికార పార్టీ కనుసన్నల్లో మెదులు తూ ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తూ మార్పులు చేర్పులు, మరణించిన ఓట్లను తొలగించటంలో మీనవే శాలను లెక్కిస్తుందని వెంటనే ఎలక్షన్ కమీషన్ జోక్యం చేసుకుని ప్రతిపక్షాల వారి ఓట్లను తొలగిస్తున్న విధానంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి అటువంటి దుశ్చర్యలకు కళ్లెం వేస్తూనే ఇంటింటి సర్వే చేపట్టి ఓటర్ మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాని లేనిపక్షంలో టిడిపి న్యాయ పోరాటం చేస్తుందని ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి వెల్లడించారు. సమావేశంలో గుత్తి టౌన్‌బ్యాంకు అధ్యక్షులు జిలాన్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌పీర, పార్టీ పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ కొట్టం మాలిక్, మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషా, బాబావలి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి

# కక్కలపల్లికాలనీ నుంచి సామాజిక సాధికార బస్సు యాత్రకు తరాలివెళ్ళిన నాయకులు

అనంతపురం, డిసెంబర్ 04 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకర్గం రాప్తాడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి బిసి నాయకుడు,వైకాపా రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు తరాలివెళ్లారు. .పాపంపేట గ్రామ నుంచి ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, ఎంపిటిసి సందీప్ యాదవ్, మాధన్న యాదవ్, వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి,మండలక కన్వీర్ గోవింద్‌రెడ్డి, ఉప్పరపల్లి సావిత్రి,శ్రీనివాసులు,కాటిగానికాల్వ సర్పంచ్ శీలక శారద ఆది నారాణరెడ్డి,కక్కలపల్లిసర్పంచ్‌క్షియ్య,తాటిచెర్ల సర్పంచ్ అమర్ నాథ్‌రెడ్డి, అక్కంపల్లి సర్పంచ్ భర్త వడ్డే లింగమయ్య,అకుతోటపల్లి సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి, ఇటుకలపల్లి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కందుకూరు సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసి రాగే రేవతి పెద్దప్ప, కామారుపల్లి మాజీ సర్పంచ్, లోక్‌నాథ్‌రెడ్డి ,కామారుపల్లి ఎంపిటిసి బర్త వై.రామకృష్ణరెడ్డి,కొడిమి సర్పంచ్ సుబ్బిరెడ్డి, పూలకుంట సర్పంచ్ కృష్ణారెడ్డి,కక్కలపల్లి కాలనీ నుంచి ఎంపిటిసిలు డాక్టర్ శ్రీనివాసులు, వడ్డే శ్రీనివాసులు, ఆధ్వర్యంలో బస్సు యాత్ర కార్యక్రమానికి కార్యకర్తలు తరలివెళ్ళారు.



బస్సు యాత్రకు తరాలివెళ్ళుతున్న ధనుంజయ యాదవనాయకులు,కార్యకర్తలు

## ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై 7 నుంచి 14 వరకు జిల్లా వ్యాప్తంగా హాస్టల్ నిద్రలు

### - విలేకర్ల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అ ధ్యక్షులు వి.జాన్సన్‌బాబు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో న ఎలకొన్న సమస ్యలపై డిసెంబర్ 7 నుంచి 14వ తేది వరకు హాస్టల్ నిద్రలకు పిలుపునివ్వడం జరిగింది. స్థానిక నీలం రాజశేఖ ర్‌రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్‌లో శిథిలా వస్థలో ఉన్నాయని మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఎస్.రమణయ్య, ఇ.కుల్లాయిస్వామి, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహా యాదవ్, ఎంకట్ నాయక్, ఆంజినేయులు, ఉమామహేష్, హారుణ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

## ఘంటసాల జయంతి సందర్భంగా నివాళులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతి సందర్భంగా పద్మశ్రీ ఘంటసాల సంగీత కళా భారతి వారి ఆధ్వర్యంలో నగరలంలోని రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులోని ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ కోశాధికారి ఆదినారాయణ మాట్లాడుతూ.. ఘంటశాల 1949 నుంచి పాటలు పాడుతూ 1974లో మరణించడం జరిగిందన్నారు. దాదాపు 25వేల పాటలను పాడారన్నారు. మా సంఘం ఏర్పాటయ్యి దాదాపు 3 సంవత్సరాలైందని దాదాపు 7 కార్యక్రమాలను నిర్వహించామని, అనంతలో విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణతోపాటు మారుతినాయుడు, మునిరత్నం, పెద్దన్న, రామయ్యలు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్ట్యూట్ ఆఫ్ టె క్నాలజీ కళాశాలలో 9న మెగా జాబ్ మేళా..

రాప్తాడు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని హంపాపురం సమీపాన ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇన్స్ ట్యూట్ ఆఫ్ టె క్నాలజీ కళాశాలలో ఈ నెల 9వ తేదిన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ విబిఆర్ శర్మ, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, చైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాల విద్యార్థుల ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో గ్రూప్ డిస్కర్షన్, ఫేస్ టూ ఫేస్ ఇంటర్వూలు, టెక్నికల్ స్కిల్స్ అయిన ప్రోగ్రామింగ్ ల్యాంగ్ వేజస్ అయిన సీ పైథాన్, జావా మీద శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ నైపుణ్యాలతో విద్యార్థులు ఎక్కడైనా ఉద్యోగం తెచ్చుకునే అవకాశం ఉంటుంది అని. ఈ సందర్భంగా జాబ్ మేళా పోస్టర్‌ని ఆవిష్కరించారు. కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, కళాశాల సీఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకి దాదాపు 15 కంపెనీలు 500 పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ విభాగం, అడ్మినిస్ట్రేటివ్ విభాగం, ఈవెంట్ విభాగం, వివిధ విభాగాధిపతులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి ఆస్పత్రిలో గైనిక్ వార్డు సీజ్

అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

అమరావతి ఆస్పత్రిలో గైనిక్ ఓపి, కాన్పుల విభాగాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి.దేవి సోమవారం మూసివేశారు. గత అక్టోబరు నెలలో గార్లదిన్నె మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మి, భర్త నాగేంద్రులు అమరావతి ఆస్పత్రికి వచ్చారు. మహాలక్ష్మి కాన్పు కోసం అడ్మిట్ అయ్యారు. అయితే మరుసటి రోజునే కా న్పు సమస్యలతో తల్లి, శిశువు చనిపోయారు. ఇది జరిగిన వెంటనే వారి భర్త, బంధువులు ఆస్పత్రి డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల తల్లి, శిశువు చనిపోయిందని డిఎంఅండ్‌హెచ్‌వోకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై డాక్టర్లతో విచారణ చేయించారు. ఈ విచారణలో ఆస్పరతిలో రెగ్యులర్ గైనకాలజి డాక్టరు లేనందువల్ల సరైన సమయానికి వైద్యం అందించలేకపోవడం వల్ల తల్లి, శిశువు చనిపోయిందని, గర్భిణి అధిక రక్తస్రావంతో సృహ కోల్పోయి షాక్‌కు గురై చనిపోయిందని తేల్చారు. బిడ్డ ఉమ్మినీరు తాగడం వల్ల ఊపిరి ఆడక చనిపోయిందని తేలడంతో డిఎంఅండ్‌హెచ్‌వో బి.దేవి సిబ్బందితో ఆస్పత్రికి వెళ్లి గైనిక్ విభాగాన్ని మూసివేశారు. ఇందులో డెమో ఉమాపతి, ఉప డెమో త్యాగరాజులు పాల్గొన్నారు.



అమరావతి ఆస్పత్రిలో గైనిక్ విభాగాన్ని సీజ్ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌వో

## ఏ ఆధారం లేని వారికి నేను ఆధారంగా ఉంటా - వైసీపీ నాయకులు తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి

శింగనమల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో నివశిస్తున్న యానాది వారు కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో నివశిస్తున్న వారికి ఎటువంటి గుర్తింపు పత్రాలు లేక పోవడంతో వారు ప్రభుత్వం నుంచి వచ్చే ఏసంక్షేమ పథకాలు అందేవి కావు. విషయం తెలుసుకున్న వైసీపీ సీనియర్ నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి వారి పరిస్థితి గురించి చెప్పగానే వెంటనే మెడికల్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి వెంటనే వయస్సు నిర్దారణ సర్టిఫికెట్ వారికి మంజూరు చేయించారు. ఏ ఆధారం లేని వారికి నేను ఆధారంగా ఉంటానని, వారికి కావాల్సిన ఇతర దృశీకరణ పత్రాలు వచ్చేందుకు కూడా చూస్తానన్నారు. ఈ సందర్భంగా వయసు దృవీకరణ పత్రాలు వంశీ గోకుల్‌రెడ్డి గ్రామసర్పంచు ఓబులరెడ్డి చేతులు మీ దుగా వారికి అందించారు.



వయస్సు నిర్దారణ సర్టిఫికెట్‌తో యానాదులు

## విభిన్న ప్రతిభా వంతులు మానసికంగా.. దృఢంగా ఉండాలి - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభా వంతులు మానసికంగా దృఢంగా ఉండాలని ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొ న్నారు. సోమవారం అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం సంద ర్భంగా మండల కేంద్రంలోని తహ శీల్దారు కార్యాలయం ఎదుట ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అందరికీ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టుదలతో వారి ఆశ యాలను అందుకోవాలని, వారికి మరింత అండగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్డి మురళీ కృష్ణ, ఎస్‌పిఎల్ ఇందిరా ప్రసన్న, జిఓ వెంకట లక్ష్మి, సావిత్రి, సూపర్వైజర్ ధనలక్ష్మి, దివ్యాంగులు నారాయణ, ముత్యాలు, నారాయణస్వామి, మండల వ్యాప్తగా ఉన్న దివ్యాంగులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

## విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

గుత్తి ఎంఎల్ఎస్ పాయింట్‌లో విజిలెన్స్ అధికారులు సోమవారం అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి మునిరావయ్య ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. గుత్తి ఎం ఎల్ఎస్ పాయింట్‌ని విజిలెన్స్ అధికారులు ఎస్ఐ శేషగిరి, ఎఇఇ రవీంద్రనాథ్, సిబ్బందితో కలిపి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భౌతిక నిలువలను పుస్తక నిలువలను పరిశీలించగా 9.57 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉంది. పామాయిల్ కూడా ఎక్కువగా ఉండడం గుర్తించారు. చట్ట విరుద్ధంగా డీలర్లకు ఒక్కో గన్నీ బ్యాగ్ బరువు (580 గ్రాములు)తో కలు పుకుని సరఫరా చేయడం గమనించారు. కనుగొనిన వ్యత్యాసాలపై తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి నివేదికలు పంపారు.



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

## పోలీసు గ్రీవెన్స్‌డేలో 174 పిటీషన్లు

అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్పీ కెకెఎన్ అన్బు రాజన్ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో 174 పిటీషన్లు వచ్చాయి. జుమ్ కాన్ఫరెన్స్ ద్వారా సం బంధిత పోలీసు అధికారుల తో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరి ష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఏవైన సమస్యలు ఉంటే జిల్లా పోలీసుస్పందన విభాగం 9392926 803 నెంబరుకు తెలియజేయాలన్నారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ భాస్కర్‌రెడ్డి, ఎస్బీ సిఐ ఇందిర, ఎస్ఐ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



పిటీషనర్లతో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

## 11 నుంచి బాలోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వారి ఆదేశాలను మేరకు ఈ నెల 11 నుంచి 13 వరకు వివిటి బాలోత్సవ్ 2023 (ప్రపంచ తెలుగు బాలల పండుగ) వివిధ 61 విభాగాల్లో జరుగుతుందని డిఈఓ వి.నాగరాజు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల విభాగములుగా సబ్ జూని యర్స్ (నర్సరీ నుంచి 4వ తరగతి ), జూనియర్స్ (5తరగతి నుంచి 7వ తరగతి), సీనియర్ (8వ తరగతి నుంచి 10వ తరగతి)గా విద్యార్థులు తమ పాఠశాలల ఎంట్రీ ఫారములను ఈ నెల 8వ తేదిలోపు గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలంలోని నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్ ట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చేర్చాలన్నారు. గడువు తర్వాత స్పాట్ ఎంట్రీలు అనుమతించబడవు అన్నారు. ఈపోటీలకు ప్రవేశము రుసుము లేదని, ఉచిత వసతి, భోజనం సౌకర్యం కల్పించబడుతుందన్నారు. సంబంధించిత వెబ్‌సైట్ ద్వారా ఎంట్రీ ఫ్మారాలను పొంది మెయిల్, పోస్ట్ ద్వారా పంపిచాలని కోరారు.

## రైతులకు వెంటనే పరిహారం ప్రకటించాలి - సిపిఐ జిల్లా సమితి సభ్యులు టి.రామాంజినేయులు

శింగనమల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

వర్షాభావ పరిస్థితుల కారణంగా మండల వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజినేయులు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ సర్కిల్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహశీల్దారుకు వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా కరువు నెలకొందని, వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తరిమెల, నిదనవాడ, సలకం చెరువు, కొరివిపల్లి, ఇరువెందుల, ఉల్లికల్లు, చిన్నమట్ల గొంది, పెరవలి, శింగనమల గ్రామాల రైతులు వ్యవసాయ కూలీలు లక్ష్మిరంగయ్య, ఎర్రాగప్ప, శ్రీనివాసులు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నేతలు

## కార్తీక వనభోజనమహోత్సవాన్ని విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు - రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు పాముదాయి వెంకటేష్

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కార్తీక వనభోజనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు పాముదాయి వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక బాలాజీ కళ్యాణమ ండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్తీక వనభోజనమహోత్సవం కార్యక్రమానికి అతి తక్కువ వ్యవధిలో సంఘం ఇచిచన పిలుపుతో వేలాదిగా తరలివచ్చి మాలో స్పూర్తిని నింపిన బలిజ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. భారీగా తరలిరావడం బలిజల్లో ఐక్యతకు ఇంతకన్నా మరో నిదర్శనం లేదన్నారు. మనలో ఐకమత్యం మన కులం అభ్యున్నతికి బలమైన పునాదులు వేస్తుందన్నారు. భవిష్యత్తులో ఆర్థిక ంగా రాజకీయంగా కులం బలమైన పునాదులపై నిలవాలంటే ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో వనభోజనమహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏడాదికి ఒకసారి బలిల బంధువులందరూ కలిసి ఆత్మీయ అనురాగాలతో ఆత్మీయ సమ్మేళనాలతో ఏకమవుదామని ఆయన తెలియచేశారు.



పాముదాయి వెంకటేష్

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతిపత్రం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఆత్మహత్య చేసుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఏ కోణంలో ఏ ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమగ్ర వ ఇచారణ చేయాలని కోరారు. ఈ నెల 1వ తేదిన సాయంత్రం 6:30 సమయంలో నలంద కళాశాల అనుబంధ హాస్టల్‌లో సెకండ్ ఇయర్ సీఈసీ చదువుతున్నటువంటి విద్యార్థిని నాలుగు అంతస్తుల పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇలాంటివి రాబోయే రోజుల్లో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బండారు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు శివ, నాగారుజన, సుమంత్ పాల్గొన్నారు.

## అలరించిన సంగీత విభావరి

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఘంటసాల 101వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని లలిత కళాపరిషత్ ప్రాంగణంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను ఎంతగానో అలరించింది. లలిత కళాపరిషత్ కార్యదర్శి పద్మజ అధ్యక్షతన నిర్వ హించిన ఈ కార్య క్రమానికి విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి మునిరామయ్య ముఖ్యఅ తతిదిగా హాజరై ఘంటసాల పాటలను ఆస్వాదించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార క్రమంలో పరిషత్ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు రామగోవిందు, సంఘాల నారాయణస్వామి, కళాకారులు పాల్గొన్నారు.



ఘంటసాల చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న దృశ్యం

## రాచానపల్లి నుంచి సామాజిక సాధికార బస్సు యాత్రకు తరాలివెళ్ళిన నాయకులు

అనంతపురం, డిసెంబర్ 04 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకర్గం రాప్తాడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి రాచానపల్లి నుంచి సర్పంచ్ అంజినేయులు యాదవ్,వైకాపా నాయకుడు వై.రాయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు తరాలివెళ్ళి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు.



బస్సు యాత్రకు తరాలివెళుతున్న నాయకులు,కార్యకర్తలు.

**బహింగ ప్రకటన**

శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలం హేమావతి గ్రామం శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు 26-12-2023న లక్ష దీపోత్సవం సందర్భంగా ఈ క్రింద తెలిపిన పనులకు కొటేషన్స్ కోరడమైనది.

అచ్చుపనులు, లైటింగ్ డెకరేషన్, క్యూలైన్ ఏర్పాట్లు, నీటి సరఫరా, దీపాంతులు, ఒత్తులు, నూనె కలిపి ప్రసాద సరుకులు సరఫరా చేయుట, ఆలయ ప్రాంగణము, ఆలయ పరిసరాలు శుభ్రం చేయుట.

పైన తెలిపిన పనులకు ఆసక్తి గలవారు 5 రోజుల లోపల దేవస్థానం కార్యాలయం నందు కొటేషన్లు సమర్పించవచ్చును. వివరములకు దేవస్థానము కార్యాలయం నందు సంప్రదించవచ్చును. ఇట్లు

కె.నాగేంద్రప్రసాదరావు, దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి

## ఘర్ ఘర్ పే కెసిసి అభయాన్ పథకంపై అవగాహన సదస్సు

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పల్లె ప్రగతి రైతుల అభివృద్ధి ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఘర్ ఘర్ పే కెసిసి అభియాన్ పథకంపై అవగాహన సదస్సును స్థానిక రాచానపల్లి సహకార సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సుకు మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. ఏడిసిసి బ్యాంకు మొదటి రోడ్డు బ్రాంచ్ మేనేజర్ శిరీష మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కెవైసి అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ శ్రీనివాసులు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాచానపల్లి సొసైటీ అధ్యక్షులు గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి

# బస్సుయాత్రను జయప్రదం చేయండి

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 04 ప్రభాతవార్త:

నేడు రాయదుర్గంలో జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటుఉ చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న బస్సు యాత్రలకు విశేష స్పందన వస్తోందని జగన్ మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు చేపట్టిన సంక్షేమ పథకాలే నిదర్శమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో కూడా ఎస్సి, ఎస్టి, బిసి సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అలాగే కార్పొరేషన్ ఛైర్మెన్లను కూడా నియమించి వారికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అన్ని వర్గాలఉ సంక్షేమానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఎస్టి, బిసి, మైనార్టి తదితర వర్గాలతో పాటు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఈ సదస్సుకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయదుర్గంలో జరిగే ఈ సదస్సుకు అన్ని వర్గాలు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైయస్సార్‌సిపి పార్టీ ఎస్సీ వర్గాలకు ఏమి చేయలేదని కాలవ శ్రీనివాసులు విమర్శిస్తున్నాడని కానీ తమ పార్టీని ఎస్సి వర్గాలను ఆదుకున్నదని ఆయన పేర్కొన్నారు. టిడిపి వారి మాటలను నమ్మకండి అని అలాగే చంద్రబాబు, కాలవ శ్రీనివాసులు మాటలఉ నమ్మి ప్రజలు మోసపోకండి అని ఆయన తెలి పారు. రాబోయే కాలంలో సామాజిక వర్గాల వారీగా నియోజకవర్గంలో ఎంతెంత లబ్ధి పొందారు పత్రి కల ద్వారా వాస్తవాలను మాట్లాడుకుందామని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో అంబేద్కర్ స్మారక నిర్మాణాన్ని కడుతున్నామని, దేశం లోనే ఈ విగ్రహం నెంబర్ వన్ అని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రాష్ట్ర వైయస్ఆర్‌సిపి రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, వైస్ ఛైర్మెన్లు వలీబాష, శ్రీనివాస్ యాదవ్, ముస్తాక్, మాధవరెడ్డి, కౌన్సిలర్లు గోవిందరా జులు, శారద, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, పోరాళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు

# రేవంత్‌రెడ్డి చంద్రబాబు శిష్యుడు

## - తెలంగాణాలో కాంగ్రెస్‌టిడిపి మిత్రపక్షలే - చంద్రబాబు సీఎం అయితే ఆంధ్ర రాష్ట్రంలో సమస్యలు పరిష్కారం అవుతాయి - జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డిని చంద్రబాబునాయుడు రాజకీయాలు తీసుకొని వచ్చారని, చంద్రబాబునాయుడు శిష్యుడే రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడిప త్రిలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణాలో టిడిపి, కాంగ్రెస్ రెండు మిత్ర పక్షాలన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయతే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పంపకాల విషయంలో నెలకొన్న విభేదాలు పరిష్కరించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. మరో ఐదు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వస్తాయని ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని జోష్యం చెప్పారు. గురుశిష్యులు ఆంధ్రప్రదేశ్ తె లంగాణ ముఖ్యమంత్రులు అయితే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొని ఉన్న విద్యుత్ సమస్య, సాగినీటి సమస్యతోపాటు మరికొన్ని సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటు పడి చక్కని పరిపాలన అందించే వారికే తమ మద్దతు ఉంటు ందని ప్రస్తుతానికి చంద్రబాబు నాయుడు మాత్రమే మంచి పరిపాలన అందించగల వ్యక్తికి ఆయనకు జై కొట్టామన్నారు. మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి మాట్లాడు తూ.. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వానికి అయినా ప్రజల నుంచి వ్యతిరేకత ఉంటుందన్నారు. వ్యతిరేకతను ప్రభుత్వానికి అనుకూలంగా మలుచుకుంటే విభజన సాధిస్తారని విస్మరిస్తే పరాజయం పాలవుతారని పేర్కొన్నారు.


: మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

# ఆగ్రిగోల్డ్ డిపాజిట్ సొమ్ము సత్వరమే ఇప్పించండి

## ఆగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వేల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ - నిరసనకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి కాలవ, సిపిఐ, సిపిఎం సభ్యులు

రాయదుర్గం, డిసెంబర్ 04 ప్రభాతవార్త:

ఆగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఆగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయదుర్గం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మాట్లాడుతూ ఎన్నో పేద కుటుంబాలఉ తమ అవసరాల కోసం దాచిపెట్టుకున్న సొమ్మును అగ్రిగోల్డ్ సంస్థ ఇంతవరకు చెల్లించకపోవడం దురదృష్టకరమని, ప్రభుత్వం కూడా గత నాలుగు సంవత్సరాల నుంచి అగ్రిగోల్డ్ బాధితులపై నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. అనంతరం సిపిఐ, సిపిఎం నాయకులు నాగార్జున, మల్లికార్జునలు మాట్లాడుతూ గడపగడప తిరుగుతున్న నాయకులు, ప్రజా సాధికార బస్సు యాత్ర చేస్తున్న నాయకులు అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదనను పట్టించుకోవాలని సూచించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని, అనంతరం మర్చి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు రూ.30వేల కోట్లు అందించడం సాధ్యం కాదా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే చాలామంది ఆగ్రి గోల్డ్ బాధితులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. వారికి న్యాయం చేయకపోతే రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, సిపిఐ నాయకులు తిప్పేస్వామి, నాగరాజు, దుర్గన్న, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నిరసనలో కుర్చున్న మాజీ మంత్రి కాలవ

# స్పందన ఆర్జీలను తక్షణం పరిష్కరించండి - సబ్ కలెక్టర్ కార్తీక్

అమరాపురం,డిసెంబర్ 4,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు జగనన్నకు చెబుదాం,స్పందన కార్యక్రమం సోమవారం పెనుకోండ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సరిగింది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి ఆర్జీలను ఆధికారులు తక్షణం స్పందిచి సరిష్కరించాలని ఆయన కోరారు.ముఖ్యంగా మారుమూల అమరాపురం మండలం నుంచి పునుకోండ కేంద్రంలో జరిగే స్పందన కార్యక్రమానికి ఈ ప్రాంత ప్రజలు రావడన చాలా ఇబ్బందులతో కూడుకున్న ందున అధికారులు మండల స్థాయిలోనే వారి సమస్యలను సచివాలయాల ద్వారా తెలుసుకోని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.అత్యదికంగా అమరాపురం మండలంలో రెవెన్యూపరమైనటువంటి సమస్యలు,అందులో వివిధ భూసమస్యలు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని తహాశీల్దార్‌కు,సర్వేయరుకు ఆదేశించారు.ఈదేశిదంగా విద్యుత్ శాఖరు సంబందించి వలస,ఆద్రహారం తదితర గ్రామాల్లో పాత విద్యుత్ స్థంబాల ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తక్షణం కొత్త విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ఏఈ సిదేధశ్వర్‌కు తెలిపారు.అదేవిధంగా ఇతర సమస్యలపైన కూడా ప్రజలు వినతులు అందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు డిఎల్‌పిఓ శివ నారాయణరెడ్డి,డివిజినల్ విద్యాశాఖ అధికారి రంగస్వామి ,హౌసింగ్ ఈఈ శివకుమార్ నాయక్, అగ్రోకల్చర్ ఏడి కృష్ణ మీనక్, మండల స్థాయి అధికారులు తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపిడిఓ మునిస్వామి,వ్యవసాయ అధికారి మంజునాథ్,ఎస్ఐ వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారి సిద్దేశ్వర్,ఎఎస్ఐ రామాంజనేయులు,హౌసింగ్ అధి కారి గణేష్,ఎంఈఓ రాఘవయ్య,మండల ఇంజనీర్ హమీద్,ఆర్ఐ గిరియ ప్ప,వార్డన్‌లు,ఐసిడిఎస్,వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపిపి ఈరన్న, ఎంపిటిసిలు నారా యణస్వామి,హనుమంత రాయ, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తదితరులు విచ్చేసి మండల సమస్యలపై సబ్ కలెక్టర్‌కు వినతి అందించారు.


వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

# కళ్లుండి చూడలేని కబోది కాలువ

## - కరోనాలో దుర్గంలో కంటికి కనబడని కాలువ

## - నేడు సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి

గుమ్మఘట్ట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కరోనా సమయంలో దుర్గంలో కంటికి కనబడకుండా కాలవ దుర్గం విడిచి వెళ్లిపోయాడని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కళ్లుండి చూడలేని కబోది కాలవ శ్రీనివాసులు అని దుర్గంలో ప్రజలు కరోనా సమ్యంలో అష్టకష్టాలు పడుతుంటే కాలవ మాత్రం దుర్గం విడిచి వె ళ్లిపోయారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు గుర్తు రాలేదు. అంబేద్కర్ వర్ధంతి ఆరవ తేది చేయాలని అది మాత్రమే గుర్తుకుందని కాపు మండి పడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో అంబేద్కర్ స్మారక నిర్మాణాన్ని కడుతున్నామని దేశంలోనే ఈ విగ్రహం నెంబర్‌వన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోరాడా శిల్ప, రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి రైతు సంఘం కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ శివప్ప, వైస్ చైర్మన్లు వలి బాషా, శ్రీనివాస్ యాదవ్, ముస్తాక్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు గోవింద రాజులు, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గుమ్మఘట్ట, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు శారద శ్రీనివాస్‌రెడ్డి, సత్య నారాయణరెడ్డి, శ్రీనివాసులు పోరాల శివ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

# విద్యార్థుల వసతుల బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున

బుక్కరాయసముద్రం డిశంబర్ 4 ప్రభాతవార్త

విద్యార్థుల వసతుల బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. బోధన, భోజనం,వసతుల వంటి వాటి పై విద్యార్థు లను అడిగి తెలుసు న్నారు. జగనన్న కిట్లు అందాయా లేదా అని విద్యార్థులతో చర్చించారు.అనంతరం విద్యార్థుల లైబ్రరాని,భోజనశాల గదిని పరిశీలించారు.పిల్లలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించా రు.కార్పొరేట్ పాఠశాలలకంటే దీటుగా గురుకుల పాఠశాలలు ఉన్నాయ న్నారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యావ్యవస్థలో ఒక చరిత్రను సృష్టించారన్నారు.ఆయన వెంట జడ్పిటీసీ నీలం భాస్కరు, సంబంధిత అదికారులు తదితిరులు పాల్గొన్నారు.


గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

# మార్కెట్‌యార్డ్‌చైర్‌పర్సన్ బాధ్యతలు స్వీకరణ

హిందూపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

హిందూపురం వ వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నూతన చైర్ పర్సన్‌గా ఆర్‌కె ఫిర్దోస్ భాను ఖలీల్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ మేరకు తన చాంబర్‌లో ప్రక్రియ ముగి సిన తరువాత వైస్‌చైర్మన్ మహేం ద్రనాథ్‌రెడ్డి, మండీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు చైర్‌పర్సన్‌తో పాటు ఆమె భర్త ఆర్‌కె ఖలీల్‌ను ఘనంగా సన్మానించారు.


బాధ్యతలు తీసుకుంటున్న దృశ్యం


చైర్‌పర్సన్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# సీఎం జగన్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం

## - అనంత నగర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతోందని ఇదే అభివృద్ధి, ఇదే సంక్షేమం కొనసాగాలంటే మరోమారు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగించాల్సి న ఆవస్యకత ఎంతైనా ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని అంబేద్కర్ నగర్‌లో సోమవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు అందిన ఆర్థిక లబ్ధిని వివరించే ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌సహకారంతో గతంలో ఎన్నడూ లేని రీతిలో అనంతపురం నగర అభివృద్ధి లక్ష్యంగా రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో చేపట్టడం జరిగిందని నగరంలోని అంబేద్కర్ నగర్ అంటే పేదలు, పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువగా నివశించే ప్రాంతమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు.

అలాంటి వారు నివజస్తున్న ప్రాంతంలో గత పాలకులు ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు అత్యధికంగా నివశించే ప్రాంతాలకు పెద్దపీట వేశామ న్నారు. అందులో భాగంగా అంబేద్కర్ నగర్, మున్నా నగర్ ప్రాంతాల్లో రో డ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అధిక ప్రాధాన్తయ ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రజలంతా రానున్న ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్‌నగర్‌లో ప్రధాన రోడ్డు ,డ్రైనేజీలను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డికి కాలనీ వాసులు గుమ్మడికా యలతో దిష్టి తీసి ఆప్యాయంగా అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సాకే చంద్రలేఖ, ఎస్సీ సెల్ నగరాధ్యక్షులు కుళ్లాయిస్వామి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు రిజ్వాన్, జెసిఎస్ కన్వీనర్ లక్ష్మన్న, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్ లీలావతి, లావణ్య, కోఆప్షన్ సభ్యులు మార్తా, స్థానిక వైసీపీ నేతలు శోభన్, సురేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

# ఎల్ఐసి నూతన జీవిత బీమా పాలసీ విడుదల

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రజలకు అవసరమైన నూతన జీవిత బీమా పాలసీని ఎల్ఐసి జీవిత బీమా సంస్థ నూతనంగా ఆవిష్కరించింది. సోమవారం నగరంలోని ఎల్ఐసి జీవిత బీమా ప్రధాన కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ మధుబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన బీమా పాలసీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని ప్రజలకు మహత్తరమైన జీవన్ ఉత్సవ్ అనే పాలసీని అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.

ముఖ్యంగా ఈ పాలసీలో అతి తక్కువ సమయంలో పాలసీదారుడు జీవితాంతం లబ్ధి పొందేందుకు ఎల్ఐసి సదావశకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వ్యాపారస్తులు, యువకులు, బాలి కలు గల తల్లిదండ్రులకు ఈ పాలసీ ఎంతో ఉపయుక్తంగా వుంటు ందన్నా రు. 5 సంవత్సరాల ప్రీమియం కట్టిన తరువాత 5 సంవత్సరాల కాలవ్యవధి తీరిన వెంటనే పాలసీదారుడు తీసుకున్న బీమా మొత్తంలో 10 శాతం చొప్పు న జీవితాంతం ఎల్ఐసి ఇవ్వడం విశేష మన్నారు. ముఖ్యంగా ఎల్ఐ సి దాదాపుగా 39 రకాల పాలసీ పథకాలను ప్రజల కోసం అందుబాటులోకి తేవడం జరిగిందని ఇందులో పైన తెలిపిన పాలసీల్లో కెల్లా మేటి పాలసీగా విడుదలైన మొదటి రోజునే దాదాపుగా దేశంలోనే 25 వేల పాలసీలను అమ్మడంతో పాటు దాదాపు 100 కోట్ల ప్రీమియం సేకరించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సందేహమున్నా దగ్గరలోని బ్రాంచ్‌కు విచ్చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు

# ఆసుపత్రికి వచ్చిన వృద్ధరోగి పట్ల ల్యాబ్ టెక్నీషియన్ వీర ప్రతాపం

## - మనోవేదన చెందిన కూడేరుకు చెందిన రామసుబ్బయ్య

కూడేరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం ఆసుపత్రి యొక్క పనితీరు పరిశీలించడానికి ప్రభాతవార్త సోమవారం వెళ్లడం జరిగింది. ఇందులో భాగంగా ఆసుపత్రిలో వాతావరణం అంతా సంతృప్తినిచ్చే విధంగా ఉంది, వైద్యుల సేవలు కూడా అద్భుతంగా ఉన్నాయని ఆసుపత్రికి వచ్చిన రోగులు మీడియాకు తెలియజేశారు. రక్త పరీక్షలు గురించి తెలుసుకోవాలని ల్యాబ్ టె క్నీషియన్ గదిలోకి వెళ్లే లోపే హృదయ విధారక సంఘటన కంటపడింది. ల్యాబట్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నటువంటి వేణు తన ఛాంబర్‌లో రోగుల రక్త పరీక్ష నమూనాలు పరీక్షలు చేస్తూ ఉంటారు.

ఇందులో భాగంగా 65 సంవత్సరాలు గల కూడేరుకు చెందిన రామసుబ్బయ్య ల్యాబ్ టెక్నీషియన్ గదిలోకి వేణుకు రక్త పరీక్ష నమూనాలు ఇవ్వడానికి వెళ్లాడు. ఇందులో భాగంగా వృద్ధాప్యం మీద పడటంతో ఎక్కువసేపు నిలబడలేక వేణు ముందర ఉన్నటువంటి కుర్చీలో కూరోచ్చవడానికి కుర్చీ వెనుకకు జరిపాడు దీన్ని గమనించిన వేణు ఒక్కసారిగా కోపోద్రిక్తుడై రామసుబ్బయ్యను కోపంతో మందలిస్తూ ఆవేశంతో విరుచుకుపడ్డాడు. నీవేమైనా కుర్చీ ఎత్తుకెళ్లడానికి వచ్చావా లేదా తీసుకెళ్ల డానికి వచ్చావా అని కోపంగా మందలించాడు. ఎందుటకు వయస్సులో ఉన్న రామసుబ్బయ్య ఒకప్పుడు ఆసుపత్రి నిర్మాణానికి పునాదిరాళ్లు నిర్మిస్తూ ఒక బేల్దారిగా సేవలందించారు. ఈ క్రమంలో అందరి ముందు తన అవమానించిన వేణు మీద ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తప్పు ఎవరిది అని ఆ విషయం అలా ఉంచితే ఆసుపత్రి పేదల పాలిట ఒక దేవాలయం లాంటిది అలాంటి ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆసుపత్రి సిబ్బంది ఎంతో నిబ్బరంగా ఉండి సానుకూలంగా వారికి సమాధానాలు ఇస్తూ సేవలందించాలి, వేణు లాంటి ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది రోగుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు వైద్య వృత్తికే కలంకం ఉందని అక్కడకు వచ్చిన రోగులు మీడియాకు తెలిపారు. కనీసం ఇప్పటికైనా ఆసుపత్రి సిబ్బంది రోగుల పట్ల సంయమనం పాటించాలని ముఖ్యంగా వృద్ధుల పట్ల దురుసుగా ప్రవర్తించకూడదని రోగులు కోరుకుంటున్నారు.


రామసుబ్బయ్య

# మా ఆస్తులను ఆక్రమించారు - మెహరాజ్ హుస్సేన్ ఆరోపణ

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తమ భూమిలోకి తమను రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని మెహరాజ్ హుస్సే న్ ఆరోపించారు. ఈ సందర్భ ంగాసోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పి కార్యాలయం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మా నాన్న ఎస్.అల్లాబకాష్ 1992లో అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో 2.25 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. తరువాత అందులో మసీదు నాలుగు షాప్ రూములు కట్టించారు. తరువాత 2007లో మానన్న ఎస్.అల్లాబకాష్, మెహరాజ్ హుస్సేన్ అనే నా పేరుపై రిజిస్టర్ చేయించారు అని, ఐతే తన పెద్దనాన్న కుమారులు షబ్బీర్, తాజుద్దీన్, రఫీలు మొదలు మేము మసీద్‌ను మెయిటైన్ చేస్తాము అని చెప్పి అందులో అడుగుపెట్టి ఇప్పుడు నా భూమిలోకి నన్నే రానివ్వడం లేదని వాపోయారు. నేను మసీదు ముతవల్లి అయినప్పటికీ నన్ను మసీదులోకి రానివ్వడం లేదని వాపోయారు. షాప్ రూముల బాడుగలు కూడా వాళ్లే తింటున్నారని అన్నారు. అంతేకాకుండా తన మసీదు, భూమిలోకి వస్తే నీ అంతు చూస్తామని అంటూ నన్ను భయభ్రాతులకు గురి చేస్తున్నారని, తనకు వారి న ఉ ంచి ప్రాణ హాని ఉ ందని తనకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పికి తెలియజేయడం జరిగింది. అయితే స్థలం ఒరిజినల్ పత్రాలు, గుత్త రసీదులు కూడా మా పేరుపైనే ఉన్నాయని, జిల్లా కలెక్టర్, ఎస్పిలు విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని మెహరాజ్ హుస్సేన్ కోరారు.


స్పందనలో ఫిర్యాదు చేస్తున్న మెహరాజ్ హుస్సేన్

# రబీ సీజన్ పంట నమోదుపై అవగాహన సదస్సు

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులు వేసిన పంట నమోదుపై రైతు భరోసా కేంద్రం సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. గతంలో దీనిపై ఇదివరకే ఖరీఫ్‌లో జిల్లా స్థాయిలో డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని డిఎ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో ఇచ్చిన విధంగా ఈ పంట నమోదు అప్లికేషన్ సర్వే నెంబర్ యొక్క జియో కొ ఆర్డినేటర్స్‌తో ఫోటో తీయడం జరుగుతుందన్నారు. అలాగే ఇదివరకే మండల వ్యవసాయ అధికారులు వారికున్నటువంటి గ్రామాల వారిగా సర్వే నెంబర్లు డౌన్‌లోడ్ చేసుకోవడం మరియు సిబ్బందిని మ్యాపింగ్ చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే రైతు భరోసా కేంద్ర సిబ్బంది కూడా ఈ సర్వే నెంబర్లను డౌన్‌లోడ్ చేసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పంట సాగు చేసిన ప్రతి విస్తీర్ణం నమోదు చేయాలని ఆదేశించారు. రైతులు రబీ-2023-24లో సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

# .తెలంగాణాలో కాంగ్రెస్ విజయం ఆంధ్రలో వైసీపీ పతనానికి నాంది

## - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పతనం ఖాయమైనట్టేనని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ శ్రీరాములుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పొత్తుతో ఆ రాష్ట్రం రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి 22 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం, రాష్ట్ర వ్యాప్తంగా 64 సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం శుభ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు.


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

# సచివాలయం2 ముందు సిసి రోడ్డు నిర్మాణం


సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు.

అనంతపురం, డిసెంబర్ 04 ప్రభాతవార్త బ్యూరో

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలోని సచివాలయం2 ముందు సిసి రోడ్డు లేక ప్రజలు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతుండంతో ఈ విషయం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి పోవడంతో ఆయన వెంటనే సచివాలయం2 ముందు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సచివాలయం2 ముందు ఎన్ఆర్‌జీఎప్ నిధులతో సిసి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు.